జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 13 నవంబర్ 2026 పేజీలు:14



ఆలేరు పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ

ఆలేరు నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషను జిల్లా అదరపు ఎస్పీ లక్ష్మీనారాయణ గురువారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పెండింగ్ కేసులు దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.

వివరాలు 2లో

అన్నదాత ఆవేదన.. నేతాజీ చౌరస్తాలో “బీఆర్ఎస్ ధర్నా”

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):

అరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ భూదాన్ పోచంపల్లి నేతాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.



వివరాలు 2లో

రూ.2.80 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

- లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం
- మహిళా సంఘం భవనానికి ప్రారంభోత్సవం
- ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- దివంగత నాయకుడికి ఘన నివాళులు
- కూచిపూడి గ్రామాభివృద్ధికి పెద్దపీట వేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





కోదాడ రూరల్,నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి కోదాడ మండలం కూచిపూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించడంతో పాటు, మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు.అనంతరం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సీనియర్ కాంగ్రెస్ నాయకులను పరామర్శించడంతో పాటు

వివరాలు 2లో

కొయ్యలగూడెంలో ఎల్‌వీకే పరిశ్రమ తనిఖీ

- పరిశ్రమ తీరు, రికార్డులు పరిశీలించిన రెవెన్యూ, పొల్యూషన్ బోర్డు, పంచాయతీరాజ్, అగ్రికల్చర్ అధికారులు

చౌటుప్పల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం రెవెన్యూ పరిధిలో కలకలం రేపిన ఎల్‌వీకే పరిశ్రమపై అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగి పరిశ్రమలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

వివరాలు 2లో

వేములపల్లి మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి -- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి నవంబర్ 12(ప్రజాజ్యోతి) :-

వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి, సామర్థ్యవృద్ధి కార్యక్రమాల అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా





మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2.80 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి







దివంగత నాయకుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కూచిపూడి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు చాలాకాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో కూచిపూడి, కాపుగల్లు, యతిరాజాపురం తండా పరిధిలోని ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ముఖ్యంగా చాలాకాలంగా రైతులు, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న తక్కువ వోల్టేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గృహ అవసరాలతో పాటు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని వివరించారు.ఈ సబ్‌స్టేషన్ పరిధిలో 1,140 గృహ విద్యుత్ కనెక్షన్లు, 1,184 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, మొత్తం 2,324 విద్యుత్ కనెక్షన్లకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ సబ్‌స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు సాగునీటి అవసరాలకు, ప్రజలకు గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం కూచిపూడి తండాలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ మహిళా సంఘం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, ఇతర అభివృద్ధి కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.తదనంతరం కూచిపూడి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.అలాగే కూచిపూడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిపూడి అనంత రామయ్యను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని యోగక్షేమాలను విచారించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సన్నిహితంగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తన బాధ్యత అని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.కూచిపూడి తండాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ బాదావత్ దుబ్లా నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఒకే పర్యటనలో విద్యుత్, మహిళా సంఘాల భవనం వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లోనూ పాల్గొనడం ద్వారా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ అధికారులు, వెంకట కృష్ణయ్య, సంబంధిత విద్యుత్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు శేషయ్య,ఈర్ల సీతారాం రెడ్డి , ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తూమాటి నాగిరెడ్డి, మందలపు సంపత్ కుమార్, శెట్టి పూర్ణచంద్రరావు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో ఎల్‌వీకే పరిశ్రమ తనిఖీ

మొదటిపేజీ తరువాయి

కొంతకాలంగా ఈ పరిశ్రమ తీరుపై వ్యక్తమవుతున్న విమర్శలు, ఫిర్యాదుల నేపథ్యంలో తహశీల్దార్ వీరబాయి, డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో అధికారులు ఏకకాలంలో పరిశ్రమను సందర్శించారు. పరిశ్రమ ప్రాంగణమంతటా కలియతిరుగుతూ అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. కాలుష్య నియంత్రణ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్న ఆరోపణలపై అధికారుల బృందం కూపీ లాగింది. పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, కాలుష్యం కారణంగా చుట్టుపక్కల దెబ్బతింటున్న వ్యవసాయ భూములు, పంటల పరిస్థితిపై మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఆరా తీశారు.అనుమతులు, రికార్డులను పక్కాగా పరిశీలించిన అధికారులు.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరబాయి,పొల్యూషన్ బోర్డు అధికారులు, డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాణాల రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ

మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్సైఓ ఉదయ్ కిరణ్, ఎస్సై వినయ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అన్నదాత ఆవేదన.. నేతాజీ చౌరస్తాలో "బీఆర్ఎస్ ధర్నా"

మొదటిపేజీ తరువాయి

అనంతరం ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు నెల రోజులుగా రోడ్లపై ధాన్యం కుప్పలు పోసుకుని కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు. కాగా, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ధర్నా వద్దకు చేరుకుని ఒకటి, రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, కందాడి భూపాల్ రెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, నోముల మాధవరెడ్డి, గునిగంటి మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

శుక్రవారం 13 నవంబర్ 2026

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

తీగల గిరిధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు







తుంగతుర్తి, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):

రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,సూచించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ ఆదేశానుసారం తుంగతుర్తి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్ని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం, గాజుల గూడెం, జీకే తండా లో ఉమెన్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, వెంపటి లోని వివో 1 మరియు 3 వ సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మరియు అధికారులతో కలిసి తగిలింది ప్రారంభించి మాట్లాడారు.రైతులకు ధాన్యం విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా,పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాలని, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. రైతులకు అవసరమైన సహకారం అందించాలని ఐకేపీ సిబ్బందికి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ. 2461, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2441 చెల్లించడంతోపాటు సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ అందిస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన అనంతరం అధికారులు ఆన్‌లైన్ ట్యాబ్‌లో లేదా ట్రక్ షీట్‌లో సంబంధిత వివరాలను నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో చలపతి, సూర్య తండా సర్పంచ్ బాజు భాయ్, వెంపటి సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, వార్డు సభ్యులు ఏర్పుల మహేష్, గుండ్ల శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ధూన్సీ రాజిరెడ్డి, ఆంగోతు రవీందర్, భాష బోయిన వెంకన్న, మాజీ ఎంపిటిసి ఆంగోత్ నరేష్, ఏవో దేవి ప్రసాద్, ఏఈఓ జోష్నా, సిసి రాంబాబు, సొసైటీ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, సంఘ బంధం వివోలు ఐకెపి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సహకారంతో సత్వర న్యాయానికి కృషి చేస్తా

నూతన జడ్జి మహమ్మద్ మునవార్ హుస్సేన్

- తుంగతుర్తి కోర్టు నూతన జడ్జికి ఘన స్వాగతం

- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం

తుంగతుర్తి, నవంబర్ 12, (ప్రజా జ్యోతి):

న్యాయవాదుల సహకారంతో సత్వర న్యాయానికి కృషి చేస్తానని జడ్జి మహమ్మద్ మునవార్ హుస్సేన్ అన్నారు. గురువారం తుంగతుర్తి కోర్టుకు నూతనంగా జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి మహమ్మద్ మునవార్ హుస్సేన్‌కు తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ అధ్యక్షతన స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు నూతన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయమూర్తి మహమ్మద్ మునవార్ హుస్సేన్ మాట్లాడుతూ... న్యాయవాదుల సహకారంతో న్యాయస్థాన కార్యకలాపాలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదులు కూడా న్యాయవ్యవస్థ గౌరవ ప్రతిష్ఠలను కాపాడుతూ, కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ టి. హరి చరణ్, జాయింట్ సెక్రటరీ మల్లెపాక రవి, సీనియర్ న్యాయవాదులు జె. కుమారస్వామి, కె. వెంకటేశ్వర్లు, టి. సత్యనారాయణ, ఎస్.కె. వజీర్, బి. ప్రతాప్, వేణు రాజ్ యాదవ్, జె. చంద్ర మౌళి, నాగరాజ్, రాజారాం, ఓర్సు రాజు, సైదులు, శ్రీనివాస్ తదితర న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కరువు సాయం ఎక్కడ? ప్రకటనలకే పరిమితమా!

- దళారులతో కాంగ్రెస్ కుమ్మక్కు.. రోడ్లపాలైన రైతాంగం - కోతకొచ్చిన పంటకు కొనుగోళ్లు లేవు..

అమ్ముకున్న ధాన్యానికి గిట్టుబాటు ధర లేదు.. ఇదేనా కాంగ్రెస్ రైతు సంక్షేమం?

- రైతు రాజ్యం అని చెప్పి.. రైతును రోడ్డున పడేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- తక్షణమే ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలి

- కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ టౌన్ ,నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తమ నివాసంలో ప్రస్తుతం కోదాడ నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతుల ఉసురు తీసుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతపై మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్ లో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు నష్టపోయిన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని, అలా ప్రకటించి ఇన్ని రోజులవుతున్నా నేటికీ ఆయా మండలాల్లో నష్టపోయిన రైతులను గుర్తించి ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా కరువు పరిహారం అందించకపోవడం ఈ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఒకపక్క కరువుతో అరాకొరా పండిన ధాన్యం కళ్లాల వద్దకు వచ్చి, అమ్ముకునే సమయానికి దళారులతో కాంగ్రెస్ నాయకులు మరియు ప్రభుత్వం కుమ్మక్కై రాత్రికి రాత్రే ధాన్యం రేట్లను అమాంతం తగ్గించడం అత్యంత దారుణమన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర కూడా దక్కక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, ప్రభుత్వం ఏర్పడటానికి ముందు తాము ఇచ్చిన ప్రధాన హామీ అయిన 'ధాన్యానికి బోనస్' ను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు వరి కోతలు కోసి, రోజుల తరబడి రోడ్లమీద కుప్పలు పోసుకుని ఎదురుచూస్తున్నా... ఇంతవరకు (ఐకేపీ) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ఐకేపీ సెంటర్లు ప్రారంభం కాకపోవడం వల్ల, గిట్టుబాటు ధర రాక రైతులు పడుతున్న ఇబ్బందులపై ప్రముఖంగా వచ్చిన పత్రికా కథనాలే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సజీవ సాక్ష్యాలు అన్నారు. పత్రికలు ఘోషిస్తున్నా, రైతులు రోడ్లపై కన్నీరు పెడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు.తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోదాడ నియోజకవర్గంలో ఐకేపీ కేంద్రాలను యుద్ధప్రాతిపదికన







ప్రారంభించి, రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలని, అలాగే పెండింగ్ లో ఉన్న కరువు పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడకపోతే, రైతాంగంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచేలా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

తుడిమిడిలో శ్రీ కంఠమా మహేశ్వర స్వామీ దేవాలయం పునర్నిర్మాణానికి భూమిపూజ

నల్లగొండ నవంబర్ 12:(ప్రజా జ్యోతి ప్రతినిధి)

శాలి గౌరారం మండలం, తుడిమిడి:గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమా మహేశ్వర స్వామీ దేవాలయం పునఃప్రారంభం, పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేదపండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు రూ.23 లక్షల అంచనా వ్యయంతో ఆలయ నిర్మాణ పనులను చేపట్టేందుకు గౌడ సంఘం కమిటీ ముందుకు వచ్చింది. గ్రామంలో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు సంఘం పెద్దలు, సభ్యులు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.ఈ భూమిపూజ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దగౌడ్ బిక్కి సాయిలు, సారెకోళ్ల గౌడ్, గడ్డం వీరయ్య, బండపెల్లి అంజయ్య, యల్మకంటి లక్ష్మయ్య, బొమ్మగాని చంద్రయ్య, బొమ్మగాని కృష్ణ, పెద్ది పరమేష్, ఎరుకల మల్లేష్, బండి యాదగిరి, దుబ్బాక నరేష్, బండపెల్లి అశోక్, యల్మకంటి శ్రీనివాస్, బండారు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





ఇంటి నిర్మాణానికి భూమి పూజ



గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి,



ఆలేరు నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా గ్రామానికి చెందిన నాయక్ సారయ్య గుడిసెలలో ఉన్న బయట కమ్మరి వాళ్లకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, కుటుంబ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

పేదలకు భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బాలు నాయక్

- దేవరకొండ నియోజకవర్గంలో రూ.2.14 కోట్ల విలువైన 339 చెక్కుల పంపిణీ

- 2028 జూన్ నాటికి దేవరకొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం





దేవరకొండ, నవంబర్ 12, (ప్రజా జ్యోతి) :

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి (సియంఆర్ఎఫ్) పథకాల కింద మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 209 మంది లబ్ధిదారులకు రూ. 84 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, మరో 130 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1.30 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. మొత్తంగా 339 మంది లబిదారులకు రూ. 2.14 కోట

ఆర్థిక సహాయం అందించారు.

నిమ్స్‌లో ఎల్‌బిసి ద్వారా ఉచిత వైద్య సేవలు పొందండి

ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని నిరుపేదలు నిమ్స్ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్‌ఒసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలు ఈ సదుపాయాన్ని అధిక సంఖ్యలో వినియోగించుకుంటున్నారని తెలిపారు. నిమ్స్‌లో అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు ఎల్ఓ సి ద్వారా వైద్య సేవలు పొందేందుకు ముందుకు రావాలని కోరారు.

సూపర్ ఎల్‌నినోపై రైతులు అప్రమత్తంగా ఉండాలి.

రానున్న రోజుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బాలు నాయక్ సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో సాగు చేసే పంటలు, ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు.

2028 జూన్ నాటికి దేవరకొండను సస్యశ్యామలం చేస్తాం

దేవరకొండ నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. 2028 జూన్ నాటికి ఎస్ఎల్బీసీతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి సాగునీరు అందించి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ప్రాంతాల మాదిరిగా పచ్చని పంటలతో దేవరకొండను సస్యశ్యామలం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్య సాధనకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తున్నారని, ప్రజా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రైతుల సాగునీటి కష్టాలను తొలగించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, హనుమంతు వెంకటేష్ గౌడ్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్

ఆలేరు నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో షిరిడి సాయిబాబాను అనుమకొండ మాజీ ఎమ్మెల్యే వినయ భాస్కర్ , ఆలయ అర్చకులు యోగేష్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించరూ. అనంతరం ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కమిటీ గారి అశోక్ , ప్రధాన కార్యదర్శి ఐడియా శ్రీనివాస్ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మురారి శెట్టి రాజేశ్వర్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కందుల రాజు రెడ్డి మృతి బాధాకరం

- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 12,

(ప్రజా జ్యోతి) :



పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన కందుల రాజు రెడ్డి మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం అంగడిపేట గ్రామంలో కందుల రాజు రెడ్డి నివాసానికి వెళ్లిన రమావత్ రవీంద్ర కుమార్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. రాజు రెడ్డి మృతి తీరని లోటని పేర్కొంటూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యా నాయక్, మండల అధ్యక్షుడు వెల్లుగూరి వల్లపు రెడ్డి, సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మునగాల అంజిరెడ్డి, ఎర్ర యాదగిరి, రమావత్ శ్రీను, అంతిరెడ్డి, బోలిగోర్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- అదనపు ఎస్పీ సత్యనారాయణ - డ్రగ్స్, ఈవ్ టీజింగ్,

సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన







ఆలేరు నవంబర్ 12(ప్రజా జ్యోతి)

రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ, మంగ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి యువ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ సత్యనారాయణ , యాదగిరిగుట్ట డీఎస్పీ పి. శ్రీనివాస్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో చదువుకోవాలని, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ, ఈవ్ టీజింగ్ అనేది తీవ్రమైన నేరమని, మహిళలు మరియు బాలికలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తోటి విద్యార్థినులను వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకొని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ బాధ్యతగల పౌరులుగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో డ్రగ్స్ నిర్మూలన, మహిళల పట్ల గౌరవం, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన పోలీసు అధికారులకు, విద్యాసంస్థల ప్రతినిధులకు, విద్యార్థులకు, యువతకు రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మంగ ఫౌండేషన్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట సిఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్ హెచ్ ఓ కిరణ్ కుమార్, ఎస్ ఐ వినయ్, రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, పులిపలుపుల మహేష్, మంగ ఫౌండేషన్ అధ్యక్షులు మంగ నరసింహులు, కౌన్సిలర్ లు పాశికంటి సంపత్, బీజని కళ్యాణి మధు, బబ్బురి పోశెట్టి ,సీసా సత్తయ్య,మంగ అరవింద్, ఐలి సందీప్, కళ్లెం జితేందర్, మొరిగాడి సిద్దులు కంతుల శంకర్, వడ్డెమాను నరేందర్, ఎలాగల వెంకటేష్, ఫయాజ్, మహమూద్, ఐలి భార్గవ్, ఎలగల శివ తదితరులు పాలుగొన్నారు.

మంచి క్రమశిక్షణతో ఆటలు ఆడాలి

ఆలేరు ఎస్సై వినయ్ కుమార్

ఆలేరు నవంబర్ 12(ప్రజా జ్యోతి)

క్రీడాకారులు మంచి క్రమశిక్షణతో ఆటలు వాడి స్నేహ సంబంధాలు క్రీడలలో పెంచుకోవాలని ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య ఆధ్వర్యంలో నవంబర్ 12 13 14 తేదీలలో వికారాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులను పంపిస్తూ జిల్లా జట్టు క్రీడాకారులకు ఖాదర్ సీనియర్ క్రికెట్ ప్లేయర్ ఆలేరు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పస్తం ఆంజనేయులు , బీజాని మధు, కానిస్టేబుల్ సైదులు, కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ చైర్మన్ విజయకుమార్, జట్టు మేనేజర్ మంగళగిరి నరేష్, పూల చంద్రకుమార్ రాహుల్ తేజ రాజు వెంకటేష్, టింకు దినేష్ నిఖిల్ చందేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం బియ్యం పంపిణీ

ఆలేరు నవంబర్ 12(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన తోట హరినాథ్ బాబు కానాజు చంద్రమౌళి కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా పార్టీ జిల్లా నాయకులు పారునంది భాస్కర్ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ, గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, లక్ష్మయ్య జియా లాక్ కిష్టయ్య యాదగిరి మల్లేష్ నరసయ్య కరుణాకర్ నరేష్ చంద్రయ్య నర్సింగరావు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ ఆలేరు చైర్మన్ గా - పిక్క శ్రీనివాస్

ఆలేరు నవంబర్ 12(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన పిక్క శ్రీనివాస్ ను ఆత్మ కమిటీ ఆలేరు డివిజన్ చైర్మన్ గా గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూల నర్సింలు, కొరుటూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.







ప్రజాసేవకులకు మరణంలేదు

పెన్ పహాడ్ నవంబర్ 12(ప్రజా జ్యోతి):



కమ్యూనిస్టుగా బ్రతికి,ప్రజాసేవలో తరించి అమరత్వం పొందిన నల్లపాటి జయమ్మ"ను జనం మరువబోరని,ఆమె ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చేందుకు నేటి యువతీ,యువకులు ఉక్కు సంకల్పంతో అంకితం కావాలని,నేడు, పెన్ పహాడ్ (మం) ధూపహాడ్ (గ్రా)లో "సూర్యాపేట జిల్లా పూర్వ విద్యార్థి మిత్ర మండలి" ఆధ్వర్యంలో నల్లగుంట్ల అయోధ్య అధ్యక్షతన ఆమె కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, జరిగిన సంతాప సభలో,ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లికార్జున్ పేర్కొన్నారు.తొలుత చిత్రపటానికి పూలమాలలు వేసి,తీవ్ర విచారంతో మౌనంపాటించి, నివాళులర్పించి,శ్రద్ధాంజలి ఘటించి జోహార్లర్పించి, మ్రుతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెల్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నల్లపాటి అప్పారావ్, కార్యదర్శి షేక్ సైదులు, కార్యవర్గ సభ్యులు,బట్టి పెల్లి వెంకన్న,వీరబోయిన సుందరయ్య,రాచకొండ భగత్సింగ్ మరియు నల్లపాటి బాలస్వామి,నల్లపాటిజ్యోతి,నల్లపాటి శివ పార్వతి,నల్లపాటి సుజాత,నల్లపాటి సంధ్య,అనంతుల విజయ,కారింగుల శ్రావణి,అనంతుల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా రైతు బజార్ లో ప్రభుత్వ ధరకే బియ్యం అమ్మకానికి ప్రత్యేక కౌంటర్ ప్రారంభం.

భువనగిరి,నవంబర్ 12అ(ప్రజాజ్యోతి)



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరకే బియ్యం,అమ్మకాలకు భువనగిరి పట్టణంలోని రైతు బజార్ లో ప్రత్యేక కౌంటర్ ను జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి,మంగళవారం ప్రారంభించారు.ఈ కౌంటర్ లో ప్రభుత్వ ధరకే కింది రకాల బియ్యం అందుబా టులో ఉంటాయని తెలిపారు.ధరల వివరాలు (కిలోకు) బీపీటీ బియ్యం - రూ. 66/- తెలంగాణ సోనా రూ. 74/- జేఎస్ఆర్ బియ్యం -రూ.79/ నిర్ణయించడం జరిగిందని అన్నారు.ప్రజలు బయట మార్కెట్ లో ఎక్కువ ధర పెట్టి కొనకుండా,ఈ కౌంటర్ లోనే నాణ్యమైనబియ్యాన్ని ప్రభుత్వ ధరకే కొనుగోలు చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి కోరారు.అలాగే ఎవరైనా అధిక ధరలకు అమ్మిన మార్కెట్ లొ బియ్యం నిల్వ ఉంచి బ్లాక్ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- కోదాడ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు: - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన

- అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని భరోసా

- విజయ గణపతి స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...- నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన



కోదాడ టౌన్ ,నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

రాష్ట్రంలోని ప్రతి పేద, నిరుపేద కుటుంబం ఆత్మగౌరవంతో తలదాచుకునేలా వారి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి నలమాద పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని 24వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మభ్యపెట్టారని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. కోదాడ నియోజకవర్గ



వ్యాప్తంగా అర్హులైన పేదల కోసం ఏకంగా 5,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆమె వెల్లడించారు. ?నియోజకవర్గంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

విజయ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు:

అంతకుముందు కోదాడ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ విజయ గణపతి స్వామి వారి దేవాలయాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సందర్శించారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.



అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, కమిషనర్ రమాదేవి, కందుల కోటేశ్వరరావు, సుందరి వెంకటేశ్వర్లు, గురుమూర్తి, బుద్దే వంశీకృష్ణ, అంబడీకర శ్రీనివాస్, వీరస్వామి, యాలాద్రి, స్థానిక మున్సిపల్ ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు,ఆయాలకు ఇంటర్వ్యూలు... జిల్లా సంక్షేమ శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్...

భువనగిరి.నవంబర్ 12 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా శిశు సంక్షేమ,శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్లు,ఆయాల,పోస్టులకు గిరిజన ప్రాంతాల్లో ఎస్టి వర్గం కోసం, పోస్టుల భర్తీకి సంబంధించి దర ఖాస్తులు చేసుకున్న వారికి అర్హులైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇంటర్వ్యూలు నిర్వ హిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్,గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు, ప్రాజెక్టుకు సంబంధించి ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటయని భువనగిరి ప్రాజెక్టుకు సంబంధించి ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు,మోత్కూరు ప్రాజెక్టుకు సంబంధించి ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు, రామన్నపేట ప్రాజెక్టుకు సంబంధించి ఈనెల 21వ తేదీన ఉదయం, 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ వర్జినల్ సర్టిఫికెట్లతో పాటుగా విద్యా అర్హత పత్రాలు ఆధార్ కార్డు,సంబంధిత పత్రాలు తీసుకొని కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాల్లో హాజరుకావాలని కోరారు.

విద్యుత్ పునరుద్ధరణలో తెలంగాణ సహకారం అభినందనీయం

- ఆపద సమయంలో అందించిన సేవలు మరువలేనివి..

- తెలంగాణ ప్రభుత్వానికి ఏపీఈపీడీసీఎల్ హృదయపూర్వక ధన్యవాదాలు

ఆర్నబ్ తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించడంలో తెలంగాణ ప్రభుత్వం, విద్యుత్ సంస్థల అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని ఏపీఈపీడీసీఎల్ పేర్కొంది.తుఫాను సృష్టించిన తీవ్ర సవాళ్లను అధిగమిస్తూ, విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు తెలంగాణ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది చూపిన చొరవ, సమన్వయం, అంకితభావం ప్రశంస నీయమని కొనియాడింది. ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు తొలగించి సాధారణ పరిస్థితులు నెలకొల్పడంలో వారి సేవలు ఎంతో కీలకంగా నిలిచాయని తెలిపింది.రాష్ట్ర సరిహద్దులను దాటి, పొరుగు రాష్ట్ర ప్రజల కష్టాలను తమ బాధ్యతగా భావించి విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో భాగస్వాములైన తెలంగాణ విద్యుత్ సిబ్బంది సేవా స్ఫూర్తి ఆదర్శనీయమని పేర్కొంది.



గిరిజన రైతుల విజ్ఞప్తికి స్పందించిన - మంత్రి ఉత్తమ్

- ఉప్పరేణి వాగుకు చెక్‌డ్యామ్‌కు నీరు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు

గిరిజన రైతులతో కలిసి ఉప్పరేణి వాగు చెక్ డ్యామ్ ను సందర్శించిన ఎన్ వి సుబ్బారావు

పాలకవీడు, నవంబర్ 12(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ గ్రామంలో బుధవారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించిన సందర్భంగా కల్మెట్ తండాకు చెందిన గిరిజన రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం చెక్‌డ్యామ్ నీటిని అందించాలని మంత్రిని కోరారు. గిరిజన రైతుల విజ్ఞప్తిపై మంత్రి వెంటనే స్పందించి, జాన్‌పహాడ్ ఉప్పరేణి వాగు చెక్‌డ్యామ్‌కు నీరు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు గిరిజన రైతులతో కలిసి ఉప్పరేణి వాగు చెక్‌డ్యామ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌డ్యామ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. నీరు అందుబాటులోకి వస్తే కల్మెట్ తండా గిరిజన రైతుల వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆయనకు వివరించారు. అనంతరం ఎన్.వి. సుబ్బారావు మాట్లాడుతూ.. చెక్‌డ్యామ్‌కు నీరు వచ్చేలా అవసరమైన అనుమతులు,



నిధులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని గిరిజన రైతులకు హామీ ఇచ్చారు. రైతుల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాన్‌పహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, భూక్య సైదా, భూక్య రాము, భూక్య శివ, రూపావత్ బాలు తదితర గిరిజన రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలకు పెద్దపీట పెద్దపీట

- ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి

- మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సంఘం భవనాల ప్రారంభోత్సవం



మునగాల నవంబర్12 (ప్రజా జ్యోతి)

మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మునగాల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆమె, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామ మహిళా సమాఖ్య భవనాలను ఘనంగా ప్రారంభించారు.మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ మహిళా సమాఖ్య నూతన భవనాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం మునగాల, గణపవరం, నారాయణ గూడెం, విజయరాఘవపురం గ్రామాల్లోనూ నిర్మించిన మహిళా సంఘం భవనాలను ఆమె ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. నూతనంగా నిర్మించిన ఈ భవనాలు మహిళా సంఘాల సమావేశాలకు, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు ఐకమత్యంతో, సంఘటితంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను





సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నల్లపాటి ప్రమీల, వేమూరి సత్యనారాయణ, అమరగాని మట్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటయ్య, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఉప్పల జానకి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని వెంట వెంట వెంటనే కొనుగోలు చేయాలి

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,

ఆలేరు నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

రైతు పండించిన ధాన్యాన్ని తప్పనిసరిగా ఐకెపి సెంటర్ ద్వారా గానీ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని వెంట వెంట వెంటనే కొనుగోలు చేయాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు కార్యాచరణ గాని ఒక ప్రణాళిక లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది అన్నారు. ఈ ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలుపై ఒక ప్రణాళిక కార్యచరణ లేకపోవడం వల్ల రాష్ట్రంలోని రైతులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారింది ఇప్పుడు అదే రైతు మళ్లీ గోసా పడుతున్నారని ఇప్పటికైనా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి ఎక్కడికి అక్కడ వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులకు చిన్న విన్నపం మీరు తప్పకుండా ఒక హెల్ప్ లైన్ నెంబర్ ను డిస్ప్లే చేయండి తద్వారా రైతులకు ఏమైనా ఇబ్బంది ఉంటే మీకు సమాచారం ఇవ్వగానే మీరు వెంటనే స్పందించి అక్కడ ఉన్న ఇబ్బందులను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు వస్తే ధాన్యం తడిచిపోతుంటే మొలకలు వస్తాయి కాబట్టి వెంట వెంటనే కొనుగోలు చేయాలి అక్టోబర్ మూడో వారంలోనే వడ్ల కొనుగోలు ప్రారంభం జరగాలి కానీ ఇప్పటికీ కూడా మన రాష్ట్రంలో కొనుగోలు ప్రారంభం కాకపోవడం విడ్డూరమన్నారు. ఆలేరు నియోజకవర్గం లో ఇప్పటికి కూడా ఇంకా కొనుగోలు కేంద్రాలు కట్టింగులకే ఉపయోగపడుతున్నాయే తప్ప వడ్ల కొనుగోలు ఏమాత్రం ప్రారంభం కావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.



బీసీ ముసుగు వేసుకున్న తోడేలు తీన్మార్ మల్లన్న

- యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరమ్

- జిల్లా ఉపాధ్యక్షులు జెన్నే సిద్దులు

ఆలేరు నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

బి సి ముసుగు వేసుకున్న తోడేలు తీన్మార్ మల్లన్న అని, బి సి ల ముసుగులో బిసిలను అనదోక్కేందుకే ప్రయత్నిస్తున్నాడని అందుకు నిదర్శనమే చాడ సర్పంచ్ బి సి బిడ్డ ఆకుల శ్రీనివాస్ పై దాడి అని, ఆకుల శ్రీనివాస్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ ల పోరం ఉపాధ్యక్షులు జెన్నే సిద్దులు డిమాండ్ చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా, మోట కొండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయం అంటే టీవీ ముందు కూర్చుని వార్తలు





చదివినంత సులువు కాదని, బీసీ బిడ్డ అయి ఉండి బీసీల పైన పోటీకి సిద్ధమవడం కాదు,దమ్ముంటే ఆలేరులో బి సి బిడ్డ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపై కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ నియోజకవర్గం నుండి అయినా పోటీ చేసి గెలువాలని సవాల్ విసిరారు. బీర్ల అయిలయ్య జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వంగపల్లి సింగిల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం,పలు గ్రామాల సర్పంచులు ఆకుల శ్రీనివాస్, భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్, బుడిగ బాలరాజు, గట్టి గొప్పల సరిత మచ్చేందర్, బొట్ల నగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విద్యుత్ పై పలువురు సర్పంచుల వినతులు వెల్లువ

చిట్యాల నవంబర్ 12 (ప్రజా జ్యోతి);

చిట్యాల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పాండు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యుత్ సరఫరా, వ్యవసాయ సమస్యలు, మిషన్ భగీరథ తాగునీటి సమస్యలపైనే సభ్యులు ప్రధానంగా చర్చించారు. పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అధికారులు ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలని సభ్యులు కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘు మారెడ్డి, సర్పంచులు బొంతల చంద్రారెడ్డి,నాగంపల్లి శ్యాంసుందర్, మిరియాల వెంకటేశం,పాలెం మహేష్, సాగర్ల భాను శ్రీ,రూపాని సోనియా,అలివేలు, జోగు సురేష్,ఏవో పగిడిమర్రి గిరిబాబు,ఎంపీ ఓ కోటేష్,ఎంఈఓ సైదా నాయక్,కరెంట్ ఏఈ రవీందర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి శ్వేత,



టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా శ్రీనివాసాచారి..

ప్రధాన కార్యదర్శిగా బాలరాజు

చింతలపాలెం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి):



టీఎస్ యుటిఎఫ్ చింతలపాలెం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు ఎన్నికల అధికారిగా, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాసరెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు. మండల అధ్యక్షులుగా వి. శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులుగా ఎన్. విజయలక్ష్మి, షేక్ అబ్దుల్ నజీర్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కోశాధికారిగా షేక్ అన్వర్ పాషా, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్‌గా బ్రహ్మయ్య ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా హర్షవర్ధన్, ప్రభాకర్, ఉస్మాన్, మహమ్మద్ రషీద్, సురేష్, రమాదేవి, వీరబాబు, వివిధ కమిటీల కన్వీనర్లుగా గోపి, గ్రీష్మ, రియాజ్, జిల్లా మహాసభ ప్రతినిధులుగా శ్రీనివాస్, జి. సైదులు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని, 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ మంజూరు చేయాలని, నూతన ఈహెచ్ఎస్ విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ--2020)ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడిగా కాతోజు ఎల్లయ్య చారి

- రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక బాధ్యతల స్వీకరణ



హాలియా,నవంబర్12(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ కార్పెంటర్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా కాతోజు ఎల్లయ్య చారి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. హాలియాలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,8వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు మజాహర్ మొహినుద్దీన్ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కటకం మురళీచారి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి కార్యవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి మాట్లాడుతూ కార్పెంటర్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న విశ్వకర్మ



కులవృత్తిదారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయడంతో పాటు,ఆపదలో ఉన్న కార్పెంటర్లకు అండగా నిలిచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.తనపై నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘ నాయకులకు,సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గౌరవ అధ్యక్షులుగా చెన్నోజు మోహనాచారి,సోనగంటి సాగరాచారి,మేలోజు శ్రీనివాసచారి,కంచోజు కృష్ణమాచారి,కొత్తోజు తారకబ్రహ్మచారి,బొడ్డుపల్లి వెంకటాచారి,ప్రధాన కార్యదర్శులుగా చౌడోజు రాజయ్యచారి,పోలోజు శేఖరాచారి,బైరోజు రవీంద్రచారి, బొడ్డుపల్లి హేమంత్ కుమార్; ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటాచారి,సోనగంటి రవిచారి,బొల్లోజు మురళీచారి, పోలోజు వెంకటాచారి; కోశాధికారులుగా చౌడోజు గణేష్‌చారి,బాణాల నాగచారి ఎన్నికయ్యారు.అలాగే ముఖ్య సలహాదారులుగా బొడ్డుపల్లి ద్రోణాచారి,బొడ్డుపల్లి దుర్గాచారి, పోలోజు సైదాచారి; గౌరవ సలహాదారులుగా ముమ్మడి ధర్మచారి,సోనగంటి లక్ష్మణచారి, ఓరువాల సత్యనారాయణచారి, కాసోజు శ్రీకాంతాచారి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం నాయకులు, విశ్వకర్మ కులవృత్తిదారులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై విద్యార్థులకు అవగాహన..

- విద్యార్థులకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం..

- పోక్సో, బాల్య వివాహాల నిషేధ చట్టాలపై వివరించిన.. సీనియర్ సివిల్ జడ్జి జి. హిమబిందు

- న్యాయ, పోలీసు అధికారులు- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..- టూ టౌన్ సీఐ ఆది రెడ్డి

నల్గొండ నవంబర్ 12,(ప్రజా జ్యోతి):

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నల్గొండలోని మౌంట్ లిటరా జీ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. హిమబిందు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, న్యాయ సేవాధికార సంస్థ చట్టం తదితర అంశాలను వివరించారు. ముఖ్యంగా బాలల వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, ఇబ్బందులకు గురిచేసినా వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అవసరమైనప్పుడు బాలల సహాయవాణి 1098 ద్వారా సహాయం పొందాలని తెలిపారు.నల్గొండ టూటౌన్ సీఐ



శ్రీ ఆది రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. వ్యక్తిగత భద్రతతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో ఎదురయ్యే మోసాలు, వేధింపుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే భయపడకుండా పోలీసుల సహాయం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'విద్యలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీ



నిర్వహించారు. ఈ పోటీల్లో పదో తరగతికి చెందిన జి. బిందుప్రియ ప్రథమ బహుమతి, తొమ్మిదో తరగతికి చెందిన ఎస్. ధనుష ద్వితీయ బహుమతి, పదో తరగతికి చెందిన ఎం. లక్ష్మీ ప్రసన్న తృతీయ బహుమతి సాధించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భరోసా విభాగం ఎస్ఐ, నల్గొండ రూరల్ ఏఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటరీ భీమనపల్లి శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పివైఎల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి: నాగయ్య

నూతనకల్. నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

నూతనకల్ మండల కేంద్రంలో ఈ నెల 13న జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) సూర్యాపేట జిల్లా 9వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడంతో పాటు దేశంలో, రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభలో చర్చించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరత, గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి అనేక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న నూతనకల్ మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగం, వైద్యరంగం, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించామని వారన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై గళమెత్తి ఉద్యమించిందని, విద్యారంగంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.ఈ క్రమంలోనే గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం కోసం జిల్లా మహాసభలను నిర్వహించు కోబోతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని, నిరుద్యోగం, యువజన రంగం, వైద్యరంగంలో ఎదురవుతున్న సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించుకోనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



కళారూపాలతో కనువిప్పు.. ఎల్‌నినో' ముప్పుపై చిన్నారుల సమరభేరి!

హాలియా,నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే తీవ్ర నీటి ఎద్దడి,తాగునీటి సమస్యలు మరియు వ్యవసాయ రంగంపై పడే దుష్ప్రభావాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో టైం స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు విభిన్న వేషధారణలతో 165వ జాతీయ రహదారిపై ప్రదర్శించిన కళారూపాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపజేశాయి.ఎల్‌నినో కారణంగా తలెత్తే వర్షాభావ పరిస్థితులు,రైతులు ఎదుర్కోబోయే ఇబ్బందులు, భవిష్యత్తులో ఏర్పడే నీటి కొరత వంటి అంశాలను విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. వ్యవసాయంలో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలని, అధిక నీటిని తీసుకునే వరి సాగుకు ప్రత్యామ్నాయంగా నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలు, కూరగాయలు,పండ్ల తోటల సాగును ప్రోత్సహించాలని రైతులకు సూచించారు.అలాగే,ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకొని భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని విద్యార్థులు పిలుపునిచ్చారు.రసాయనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,టైం స్కూల్ డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

తుంగతుర్తి, నవంబర్ 12,(ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డీలర్ల సంఘం అధ్యక్షులు ఓర్సు వెంకన్న అన్నారు. గురువారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు మందుల సామేలు కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రేషన్ డీలర్ల ప్రధాన సమస్య అయినటువంటి గౌరవ వేతనం ఐదువేల రూపాయలు ఇవ్వాలని కమిషన్ 300 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ను కోరినట్లు తెలిపారు. రేషన్ డీలర్లు ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని కమిషన్ తో బ్రతుకు వెల్లదీస్తున్నారని అన్నారు. ఎల్ నీ నో ప్రభావంతో కరువు వచ్చేలా ఉందని ప్రజల అభిప్రాయం మేరకు నిత్యవసర సరుకులు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీగల వెంకన్న ,శోభారాణి ,మల్లయ్య ,రాములు ,లింగయ్య, భద్రా రెడ్డి వెంకట్ రెడ్డి,నరేష్ ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులను కోల్పోయిన ఆడపిల్లలకు చేయూత

నూతనకల్. నవంబర్ 12 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రానికి చెందిన గుండాల లింగయ్య, సరిత గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ఇద్దరు కుమార్తెలు నికిత, లికిత తల్లిదండ్రుల ప్రేమకు దూరమయ్యారు. అప్పటి నుంచి వారి నాయనమ్మే ఇద్దరు చిన్నారుల బాధ్యతలను చూసుకుంటూ పెంచి పెద్ద చేసింది. గురువారం పెద్ద కుమార్తె వివాహం సందర్భంగా ఆ గ్రామానికి చెందిన శ్రీ గణేష్ యూత్ సభ్యులు రూ.25,800 ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన శ్రీ గణేష్ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



ఇందిరమ్మ ఇళ్లల ఎంపికపై బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవం

- పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమిడి ప్రదీప్ జీ



చౌటుప్పల్,నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమిడి ప్రదీప్ అన్నారు. గురువారం చౌటుప్పల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. లబ్ధిదారులు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారనే విషయాన్ని ప్రభుత్వం చూడటం లేదని, అర్హతనే ప్రామాణికంగా తీసుకుంటోందని పేర్కొన్నారు.మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ఉన్నత చదువులు, పేదల వైద్య చికిత్సలు, వృద్ధులకు కంటి పరీక్షలు, ఆపరేషన్లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతోనూ సహాయం చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కమిటీలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులను కలిసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించుకోవాలని సూచించారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప ముందస్తుగా ధర్నాలు, ఆందోళనలకు పిలుపునివ్వడం సరికాదన్నారు.సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎంపిక విషయంలోనూ స్పష్టత ఉండాలని, మండలంలోని సర్పంచులందరూ కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకుంటేనే ఆ పదవికి గుర్తింపు ఉంటుందని అన్నారు. సుర్వి మల్లేష్ గౌడ్ ఏ హోదాలో సమావేశానికి పిలుపునిచ్చారో స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ప్రతి సర్పంచుకు సమాన గౌరవం, ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత ఉండాలని, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని బీమిడి ప్రదీప్ కోరారు.

ధాన్యం కొనుగోలులో అలసత్వం తగదు: చిరుమర్తి లింగయ్య

చిట్యాల నవంబర్ 12

(ప్రజా జ్యోతి):



ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని, లేకుంటే రైతులు ప్రైవేటు వ్యాపారులకు అమ్ము కునేందుకు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మండలం ఆరెగూడెం, వెలిమినేడు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడిచినా కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి నెల రోజులు దాటుతున్నా కొనుగోళ్లు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనుగోళ్లు వేగవంతంగా జరిగేవని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునేవారని గుర్తుచేశారు. ప్రస్తుత సీజన్ ప్రారంభమై మళ్లీ నాట్లు వేసే సమయం వచ్చినా ధాన్యం అమ్ముకోలేక రైతులు కేంద్రాల వద్ద వారాల తరబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట కోసం చేసిన అప్పులు తీర్చలేక, తదుపరి పంటకు పెట్టుబడులు సమకూర్చుకోలేక అన్నదాతలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని, రైతులను కేంద్రాల చుట్టూ తిప్పించకుండా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో రైతు సంఘం మోటార్ సైకిల్ ర్యాలీ రైతు మహాసభను విజయవంతం చేయాలి

చిట్యాల నవంబర్ 12(ప్రజా జ్యోతి);



చిట్యాల మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే అఖిల భారత రైతు సంఘం మహాసభ, బహిరంగ సభలు ప్రధాని మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికేనని అన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని చెప్పారు. స్థానిక జాతీయ రహదారి, భువనగిరి రోడ్డు వెంబడి ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, పామనుగుళ్ళ అచ్చాలు, ఐతరాజు నర్సింహా, పంది నరేష్, మెట్టు నర్సింహా, కోనేటి రాములు, కందగట్ల గణేష్, నెలికంటి నర్సింహా, కూనూరు గణేష్, ప్రణీత్, బూరుగు గోపి, భరత్, సాయి, లక్ష్మీ నారాయణ, పార్వతమ్మ, యాదయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు!

- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి సీఐ చరమందరాజు

గరిడేపల్లి,నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్ప డితే చర్యలు తప్పవని హుజూర్‌నగర్ సీఐ చరమందరా జు హెచ్చరించారు.గురువారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ రివ్యూ నిర్వహించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్ర మత్తంగా ఉండాలని సూచించా రు.అపరి చిత వ్యక్తుల ఫోన్ కాల్స్,అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్త వహించాలని,ఓటీ పీ,బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దని తెలిపారు.నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకమని,గ్రామాల్లో వ్యాపారు లు,ప్రజలు వాటిని ఏర్పాటు చేసుకోవాలని కోరారు.అనుమా నాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీ సులకు సమాచారం అందించాల ని సూచించారు.నేరస్థులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతి కతను వినియోగిస్తున్నట్లు తెలి పారు.సమావేశంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

గరిడేపల్లి,నవంబర్ 12(ప్రజా జ్యోతి):

మండల అభివృద్ధి,గ్రామాల సమస్యలపై చర్చించాల్సిన సర్వసభ్య సమావేశం ప్రజాప్రతి నిధుల గైర్హాజరుతో నామమా త్రంగా సాగింది.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరోజ అధ్యక్షతన నిర్వహించిన సమా వేశానికి మెజారిటీ సర్పంచులు హాజరు కాలేదు.మండలంలో 33 గ్రామ పంచా యతీలు ఉండగా,కొద్దిమంది మాత్రమే రావడంతో సమావేశ మందిరంలో కుర్చీ లు ఖాళీగా దర్శనమిచ్చాయి.గ్రామాల్లో తాగునీరు,పారిశు ద్ధ్యం,వీధి దీపాలు,వి ద్యుత్,అంతర్గత రహదారుల సమస్య లు నెలకొన్నా వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన సర్పంచులు సమావేశా నికి దూరంగా ఉండటం చర్చనీయాంశ మైంది.వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు,పథకాల అమ లు వివరాలను వివరించారు.ప్రజాప్రతి నిధుల హాజరు లేకపోవడంతో గ్రామాల వారీగా సమస్యలపై ఆశించిన స్థాయిలో చర్చ జరగలేదు.ప్రజా సమస్యల పరిష్కా రానికి వేదిక కావాల్సిన సమావేశం అధి కారుల నివేదికలకే పరిమితం కావడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు కీలక సమావేశాలకు ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యేలా ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు.ఈ సమావేశంలో మండల ప్రత్యే క అధికారి, ఎంపీఓ,ఎంఈఓ ఛత్రు నాయ క్,పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.



స్పీడ్ హ్యాండ్ బాల్ అధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి

చిట్యాల నవంబర్ 12(ప్రజా జ్యోతి):

చిట్యాల: తెలంగాణ స్పీడ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా నూతన కమిటీని నియమించింది. జిల్లా అధ్యక్షుడిగా మంద వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏలుగు చంద్రశేఖర్ నియమితులయ్యారు. నియామకం అనంతరం వేణుగోపాల్ రెడ్డి





మాట్లాడుతూ తమకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి మంచి శిక్షణ ఇస్తామని చెప్పారు. రాబోయే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో నల్గొండ జిల్లా జట్టు మంచి ఫలితాలు సాధించేలా పని చేస్తామని తెలిపారు. వీరి నియామకం పట్ల జిల్లా క్రీడాకారులు, క్రీడా సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి ఆడదూడలే రేపటి పాడి పశువులు.. మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహణ

- లింగ నిర్ధారిత వీర్యంతో అధిక ఆడదూడల ఉత్పత్తికి ప్రోత్సాహం..

రైతులకు పశుసంవర్ధక శాఖ సూచనలు

నల్లగొండ నవంబర్ 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్లగొండ: నేటి ఆడదూడలే రేపటి పాడి పశువులని, వాటి సంరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు, తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ జజూ డాక్టర్ బి. సుబ్బారాయుడు సూచించారు.నల్లగొండ జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ మండలంలోని పానగల్లు గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి. సుబ్బారాయుడు మాట్లాడుతూ, రైతులు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించి అధిక సంఖ్యలో ఆడదూడలను పొందాలని సూచించారు. దూడ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించాలని, ఎదుగుదలకు అవసరమైన కాల్షియం టానిక్‌లను అందించాలని తెలిపారు.జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.వి. రమేష్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తుగా అప్రమత్తమై పచ్చి,



ఎండు పశుగ్రాసాన్ని విరివిగా సాగు చేసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి పెంపునకు నాణ్యమైన పశుగ్రాసం, దూడల సంరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, గోపాలమిత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశువుల సంరక్షణ, పశుగ్రాసం లభ్యత, ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ



ప్రదర్శనలో 50 ముర్రా జాతి గేదె దూడలు, 10 మేలు జాతి ఆవు దూడలు కలిపి మొత్తం 60 దూడలను ప్రదర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న అన్ని దూడలకు నట్టల నివారణ మందులు, బలవర్ధక కాల్షియం టానిక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగరాజు, సహాయ సంచాలకులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, గోపాలమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రైతులు సహకరించాలి

- రీ సర్వే అభ్యంతరాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

-- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ, నవంబర్ 12:(ప్రజా జ్యోతి ప్రతినిధి)

భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే రైతులందరూ సమన్వయంతో అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. భూ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని, అనవసరమైన గొడవలకు వెళ్లవద్దని కోరారు.గురువారం మునుగోడు మండలం సింగారం గ్రామంలో భూముల రీ సర్వే అనంతరం జారీ చేసిన నోటీసులపై రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాల పరిష్కారానికి నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో మొత్తం 255 ఖాతాలు ఉండగా, 417 ల్యాండ్ పార్సెల్ మ్యాపులు (ఎల్‌పీఎంలు) జారీ చేసినట్లు, వాటిపై 59 అభ్యంతరాలు అందినట్లు కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, రహదారులు, పట్టా భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించినట్లు తెలిపారు.అనంతరం అభ్యంతరాలు తెలిపిన రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే కార్యక్రమం ద్వారా ఉన్న భూ సమస్యలు పరిష్కారం కావాలే తప్ప కొత్త సమస్యలు



తలెత్తకూడదని అన్నారు. చట్ట నిబంధనల ప్రకారమే భూముల హద్దులు నిర్ణయించి, అర్హులైన వారికి వారి భూములకు సంబంధించిన పట్టాలు అందజేస్తామని స్పష్టం చేశారు.రైతులు తమ పక్క భూముల యజమానులతో చర్చించుకొని పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో అభ్యంతరాల స్వీకరణకు కేవలం 25 రోజుల గడువు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో మిగిలిన రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. గ్రామసభలో రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టాదారు పాస్ పుస్తకాల ప్రకారం భూముల హద్దులు నిర్ణయించాలని కోరారు. అన్నదమ్ముల మధ్య భూ పంపకాల వివాదాలు, భూమి ఉన్నప్పటికీ పట్టా లేని సమస్యలు, నక్షా మ్యాపులు, సర్వే మ్యాపుల మధ్య తేడాలు, అసైన్డ్ భూములు, పట్టా భూములకు సంబంధించిన వివాదాలను వివరించారు.రైతులు లేవనెత్తిన ప్రతి సమస్యకు రీ సర్వే చట్టం ప్రకారం పరిష్కారం ఉందని, నిబంధనలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, స్థానిక సర్పంచ్ ఆండాలు, తహసీల్దార్, సర్వేయర్, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వల్లాపురం--చనుపల్లి రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి

గుంతలమయంగా మారిన రోడ్డుతో ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు

నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మించాలి : బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, నవంబర్ 12, ప్రజాజ్యోతి:

వల్లాపురం నుంచి చనుపల్లి వెళ్లే రహదారిని వెంటనే అభివృద్ధి చేసి తారు రోడ్డుగా నిర్మించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ స్థానిక ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. ఈ నెల 15న నల్లగొండలో నిర్వహించనున్న ఆలిండియా కిసాన్ మహాసభ బహిరంగ సభను జయప్రదం చేయాలని మండలంలోని వల్లాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా వల్లాపురం జాతర ప్రసిద్ధి చెందిందని, మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు, ప్రజలు జాతరకు తరలివస్తారని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రానికి వెళ్లే వల్లాపురం--చనుపల్లి రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జాతర సమయంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే వెంటనే స్పందించి అవసరమైన నిధులు మంజూరు చేసి నాణ్యమైన తారు రోడ్డును నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఈ నెల 15న నల్లగొండలో జరిగే ఆలిండియా కిసాన్ మహాసభ బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్కే సైదా హుస్సేన్, పి.ఆనీఫ్, మదర్ సాబ్, కాసిం సాబ్, నాగేంద్రచారి, ఉపేంద్రచారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

